క్లుప్తంగా

రేపు మండల పరిషత్తు సమావేశం

సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ కె.రమేష్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో ఆ రోజు మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖాధికారులు పాల్గొనాలని కోరారు.

సామర్లకోట వెళ్లి పింఛన్ అందజేత


సామర్లకోటలో వెంకటలక్ష్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ కల్యాణి

బిక్కవోలు: మండలంలోని పందలపాకకు చెందిన వృద్ధురాలు వెంకటలక్ష్మి కంటి ఆపరేషన్ చేయించుకుని సామర్లకోటలోని తన కుమార్తె ఇంటి వద్ద ఉంటోంది. సమాచారం తెలుసుకున్న వలంటీర్ కుక్కల కల్యాణి శనివారం అక్కడకు వెళ్లి పింఛన్ అందజేశారు. తన కోసం అంతదూరం వచ్చిన వలంటీర్ కల్యాణిని చూసి వెంకటలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్యాణిని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సీహెచ్ రాధ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి అభినందించారు.

దరఖాస్తులకు 7వ తేదీ వరకూ గడువు

సీతానగరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్, హిస్టరీ సబ్జెక్టులు బోధించే అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులకు ఈ నెల 7 వరకూ గడువు ఉందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చిట్టిబాబు శనివారం తెలిపారు. భౌతిక శాస్త్రం, చరిత్రలలో 55 శాతం మార్కులతో ఎంఎస్సీ (ఫిజిక్స్), ఎంటెక్, ఎంఏ (హిస్టరీ)లలో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. పీహెచ్‌డీ, నెట్, ఏపీ సెట్, ఎంటెక్ లాంటి అదనపు అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. దరఖాస్తును స్వయంగా కళాశాలకు వచ్చి అందజేయాలని, ఇంటర్వ్యూ ఈ నెల 11 ఉదయం పది గంటలకు కళాశాలలో ఉంటుందని వివరించారు.

గణపతి ఉత్సవాలకు రాట ముహూర్తం

బిక్కవోలు: మండలంలోని కొంకుదురు మార్కెట్ సెంటర్‌లో గణపతి నవరాత్రుల ఉత్సవాల పనుల ప్రారంభం కోసం రాట ముహూర్తం శనివారం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిన్నం వీరభద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సబ్బెళ్ల సాయి రామనారాయణరెడ్డి, కర్రి రామారెడ్డి, ద్వారంపూడి వెంకటరెడ్డి, మల్లిడి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

సీతానగరం: ఉద్యోగం రాలేదని మనస్తాపంతో ఇనుగంటివారిపేటకు చెందిన సత్యం సీతారామరాజు (26) గత నెల 31న గడ్డి మందు తాగాడు. అప్పటి నుంచి రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించాడు. అతని తండ్రి గోపాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై సమర్పణరావు శనివారం తెలిపారు. మృతునికి తల్లిదండ్రులతో పాటు వివాహమైన ఇద్దరు అక్కలు ఉన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం


గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న వైస్ ఎంపీపీ కర్రి దాసు తదితరులు

అనపర్తి: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వైస్ ఎంపీపీ కర్రి దాసు అన్నారు. పోషకాహార మాసోత్సవాలను పురస్కరించుకుని గ్రామ సచివాలయం-2 పరిధిలో ఐసీడీఎస్ అనపర్తి సెక్టార్ ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కర్రి దాసు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహార కిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ సరకులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పడాల శ్రీనివాసరెడ్డి, శంకర్‌బాబు, ఏఎన్ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

సీతానగరం: స్థానికంగా సినీ నటుడు పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మధురపూడి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆ పార్టీ రాజానగరం ఇన్‌చార్జి బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. బస్టాండ్ల వద్ద భోజన వితరణ చేశారు.


సీతానగరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


గోకవరంలో పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతులు


బిక్కవోలులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీరవెంకట సుబ్బారెడ్డి


జి.మామిడాడలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కేతా తులసి

మనసున్న మారాజు వైఎస్సార్

- వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా


కోరుకొండ వైద్య శిబిరంలో సేవలందించిన సిబ్బందిని అభినందిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా


కోరుకొండ శిబిరంలో రోగులకు వైద్య సేవలు


రామవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి


నరేంద్రపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

మధురపూడి: పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మనసున్న మారాజు అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్, జీఎస్ఎల్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాజన్న సీఎం అయ్యాక పేదలకు ఆరోగ్య భరోసా లభించిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే అవకాశాన్ని పేదలకు కల్పించారన్నారు. తండ్రి బాటలో పయనిస్తున్న జగనన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తరించారని అన్నారు. ప్రతి గ్రామంలోనూ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి పేదలకు వైద్యం చేరువ చేశారన్నారు. అనంతరం 40 మంది వైద్య నిపుణులు వివిధ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు చేశారు. వేలాది మంది రోగులు పరీక్షలు చేయించుకుని, వైద్య సదుపాయాన్ని పొందారు. అలాగే బుచ్చెంపేట గ్రామంలో పేదలకు ఎమ్మెల్యే రాజా దుస్తులు పంపిణీ చేశారు. తొలుత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోరుకొండ మండల ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ భవనానికి శంకుస్థాపన చేశారు.

కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కో-కన్వీనర్ గణేశుల పోసి, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కొల్లం రమాదేవి, నాయకులు అడబాల సీతారామకృష్ణ, కేతినీడి అశోక్, బొరుసు బద్రీ, కడియాల పాపారావు, ఇండిగమెల్లి సత్యనారాయణ, అడపా బాబి పాల్గొన్నారు.

అవినీతిలో ఆరితేరిన చంద్రబాబు

ఐటీ శాఖ నోటీసుల ఆధారంగా వెలుగు చూసిన రూ.వందలాది కోట్ల అవినీతి నుంచి బయట పడటానికి చంద్రబాబు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడని ఎమ్మెల్యే రాజా అన్నారు. గత టీడీపీ హయాంలో చంద్రబాబు అమరావతి పేరిట అవినీతి, వివిధ అభివృద్ధి పనుల్లో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. దానికి కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై, మంత్రులపై దుర్భాషలాడుతూ, ప్రభుత్వంపై నిందలు మోపుతున్నాడని విమర్శించారు.

సీతానగరం మండలంలో..

సీతానగరం: మహానేత వైఎస్సార్ ఎన్ని తరాలైనా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి డాక్టర్‌బాబు అన్నారు. స్థానిక మదర్‌థెరిసా సెంటర్‌లో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, మండల ఆర్బీకే చైర్మన్ వలవల వెంకట్రాజు, పీఏసీఎస్ చైర్మన్ మట్ట వసంతరావు, మద్దాల కొండలరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, పీఏసీఎస్ పర్సన్ చిరికి వెంకటరమణ, చింతలపూడి వీరబాబు, ధాకే రఘు తదితరులు పాల్గొన్నారు. ముగ్గళ్లలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న ఆధ్వర్యంలో దివంగత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సాదే చంటిబాబు, సుంకవల్లి సుబ్రహ్మణ్యం, కానూరి రామారావు, మన్యం నాని తదితరులు పాల్గొన్నారు.

గోకవరం: మండలవ్యాప్తంగా శనివారం మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని యాచకులు, పేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే గోకవరం ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు రొట్టెలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, ఎస్సీ సెల్ జోన్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, నాయకులు సుంకర వెంకటరమణ, దాసరి చినబాబు పాల్గొన్నారు. గోకవరం ఊరకాలువ వద్ద వైఎస్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, కర్రి సూరారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజానగరంలో..

రాజానగరం: దివంగత మహానేత వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, నరేంద్రపురంలో శివాలయం సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సొసైటీ చైర్‌పర్సన్ పబ్బిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే శ్రీకృష్ణపట్నం, రాధేయపాలెం, సంపత్‌నగరంలలోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేశారు.

పేదల దేవుడు వైఎస్సార్

- సంక్షేమ పథకాల అమలులో దార్శనికుడు
- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి


అనపర్తిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పథకాల అమలులో దేశానికే దార్శనికుడని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక కెనాల్ రోడ్డు దేవీచౌక్ సెంటర్ వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పలు సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల దశదిశలను మార్చివేశాయన్నారు. తండ్రి వైఎస్సార్ ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణంగా ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి దాసు, ఎంపీటీసీ కొండేటి భీమేష్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, వెలగల లక్ష్మీనారాయణరెడ్డి, పాదూరి డేవిడ్‌రాజు, తేతల వెంకటరెడ్డి, యాసిడ్ రాము, వాసంశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రామవరంలో ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సర్పంచ్ గిరడా గంగాభవాని తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెదపూడి: పేదల గుండె చప్పుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ కేతా తులసి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా జి.మామిడాడ సూర్యనారాయణమూర్తి ఆలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లంక మున్ని, వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మారెడ్డి, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కేతా సత్యశ్రీలక్ష్మి, చింతా దొరబాబు, పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, సబ్బెళ్ల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కాండ్రేగులలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

బిక్కవోలు: మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర వేశారని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకటసుబ్బారెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా బిక్కవోలు వైఎస్సార్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఊలపల్లిలో పోతుల ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ బండారు శివ ఆధ్వర్యంలో, పందలపాకలో వైఎస్సార్ సీపీ గ్రామశాఖ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి, కాపవరం సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

రంగంపేట: సంక్షేమ రారాజుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతిని సందర్భంగా సుభద్రంపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డిజిటల్ విద్యకు బాటలు


ట్యాబ్‌ల వినియోగం, సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పిస్తున్న డీఎన్‌ఓ ఈశ్వరశాస్త్రి

పెదపూడి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా ప్రభుత్వం డిజిటల్ విద్యకు బాటలు వేసిందని కాకినాడ జిల్లా నోడల్ అధికారి పీఎస్ ఈశ్వరశాస్త్రి అన్నారు. శనివారం మండలంలోని రామేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాల, పెదపూడి జెడ్పీ బాలికోన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి పీఎస్ ఈశ్వరశాస్త్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌ల వినియోగంతో విద్యా ప్రమాణాలు పెంపొందుతాయన్నారు. అనంతరం ట్యాబ్‌ల వినియోగం, ట్యాబ్‌లలో తలెత్తే సాంకేతిక ఇబ్బందులు, స్మార్ట్ టీవీ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు భరోసా


కొంకుదురు అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా మహిళ సంక్షేమ సంఘ చైర్‌పర్సన్ రొంగల పద్మావతి

బిక్కవోలు: ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల అందజేత ద్వారా గర్భిణులు బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు భరోసా కల్పిస్తోందని జిల్లా మహిళ సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ రొంగల పద్మావతి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని కొంకుదురులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రొంగల పద్మావతి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఐరన్, కాల్షియం ట్యాబ్లెట్లను వేసుకుంటే రక్తహీనత దరిచేరదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తి వీరమణి, ఎంపీటీసీ కొంకుదురు పీవీ, సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డిరాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మన్‌పై దాడి

రాజానగరం: లైన్‌మన్‌పై దాడి జరిగినట్లు సంపత్‌నగరం విద్యుత్ సబ్ స్టేషన్ ఇన్‌చార్జి ఏఈ చిన్నారిలక్ష్మి తెలిపారు. పాతతుంగపాడుకు చెందిన నూకతట్టు మర్రియ్య సకాలంలో విద్యుత్ బిల్లు చెల్లించకపోవడంతో ఇటీవల అతని విద్యుత్ సర్వీసును తొలగించారు. అయితే తన విద్యుత్ సర్వీసును తొలగించాడనే అక్కసుతో ఉన్న మర్రియ్యకు శనివారం ఉదయం విద్యుత్ లైన్‌మన్ రౌతుల దుర్గాప్రసాద్ తారసపడటంతో కోపంతో ఊగిపోతూ అతనిపై దాడికి పాల్పడ్డాడు. దీనిపై రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశామని చిన్నారిలక్ష్మి తెలిపారు.

ఇన్వర్టర్ బహూకరణ

రాజమహేంద్రవరం రూరల్: శాటిలైట్ సిటీ సీబ్లాక్‌లో ఉన్న గుడ్‌కేర్ హెల్పింగ్ సొసైటీ అండ్ హోమ్‌కు శనివారం ఎస్‌వీజీ మార్కెట్‌లోని ప్రేమసాయి ఎంటర్‌ప్రైజస్ అధినేత నల్లమిల్లి గోపాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఇన్వర్టర్‌ను బహూకరించారు. ఇన్వర్టర్‌ను హోమ్ నిర్వాహకులకు నల్లమిల్లి గోపాలకృష్ణ, దుర్గామహాలక్ష్మి దంపతులు అందజేశారు. హోమ్‌లో పేదలకు అల్పాహారం, పండ్లు అందించారు.